



కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

బాలకోటీశ్వర భజన గేయములు








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010002827

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ శివాయ గురవేనమః

ఖాలకోటీశ్వర

భజనగేయములు



రచయిత

శ్రీ శీలం బ్రహ్మారెడ్డిగారి ఏకైకపుత్రుడు

వేంకటకృష్ణారెడ్డి

ప్రకాశకులు :

కీ. శే. కుడుముల అప్పిరెడ్డిగారి కుమారుడు


భిక్షామ్రెడ్డిగారు

మీనవోలు మధిర తాలూకా

1956

హక్కులు మావి] [హక్కులు మా

మూల్యం మూడు అణాలు.



శ్రీ శివాయ గురవేనమః

కృతిసమర్పణ

ఆ. వె. బాలకోటిదేవ, జాలి, గా పాడుము
జాలమేలజేతు । ఫాలనయన
మేలుమనువజాల । లీలనారచనల
నాలకించినన్ను । నేలుమభవ

కం. ఫాలాక్షుభక్తియుక్తుడ,
శీలము వంశజుడ భక్తిశీలుడనేనున్
బాలుడ గృష్ణారెడ్డిని
మేలగు నీకీర్తిబాగడి మెలగితినీశా !

తే. గీ. భజనకీర్తనలీరీతి, వ్రాసినీకు
భక్తినర్పించుచున్నాడ పాపభంగ
బాలకోటీశ్వరా నీవులీల దీని
నందికోగదె వేగంబ, నందివాహ.

ఇట్లు,

రచయిత

శీలం వేంకటకృష్ణారెడ్డి.

[వివిధ వృత్తబాల రామాయణ, కందరామాయణ గ్రంథ కర్తలగు బ్రహ్మశ్రీ వేదమూర్తులు సూరివరపు వేంకట శివ సోమయాజులుగారు అనుగ్రహించిన ఆశీఃపూర్వకాశయము.]

ఆశీర్వచన పద్యరత్నములు

ఉ. శ్రీలలనామనోహరుడు, చిన్మయమూర్తి జనార్దనుండు మా
శీలముకృష్ణయాఖ్యు,ఘను,శ్రీహరిభక్తు,దయాసముద్రునిం
జాలగనిష్టసంపదల సద్గురుభక్తినొసంగి నిచ్చలుం
బాలనజేయుగాక, వరభావకవిత్వవిదుఁ. బ్రశాంతునిఁ

2. కం: రెడ్డికులుండగు బ్రహ్మ
రెడ్డికిసుతుడై జనించి, రెక్కోనుగృష్ణా
రెడ్డినిసతముంబ్రోచుత
నడ్డేమియులేక, శంభుఁడాదరయుతుడై.

3. కం: వెలవడమఱ గ్రామంబున
సలలితముగ వెలసియున్న, సాంబుని, రాముఁ
బలువిధములగీర్తించియు,
నిలజనములుపొగడసతము, నెగడితివౌరా!

4. కం: హరి, హరులకుభేదంబిల
బరికించిన లేదటంచు – బ్రజలకు దెలుపఁ
హరి, హరులబొగడి వెలసితి,
గిరిధరుభక్తుండవౌటఁగృష్ణారెడ్డీ!

5. తేగీ: ఆధునికమగుపద్ధతి, యచ్చువడగ
వ్రాసివినుపించినట్టినీ, వరమభక్తి
యుక్తమౌ కీర్తనంబుల నోర్పుతోడ
వినియునానందరసవార్ధి, మునిగినాడ.

6. కం: అనుకరణ శక్తిపదముల
యనుపమలాలిత్యగరిమ - యర్థవిశేషం
బనునిట్టి సహజగుణముల
గనియుండుట నీదుకవిత - ఘనతకు నెక్కఁగా.

7. వె: అంత్యనియమయుక్త, మైయలరారెడు,
నీదుకీర్తనముల - నిఖిలజనులు
పరమభక్తి బాడి - కరము నానందంబు
జెందుచుండిరిపుడె, చెన్నుమీఱ.

8. ఆ:వె: భజనకీర్తనముల బాగుగారచియించి
పేరుగాంచినట్టి. సారయుతుని
రామచంద్రుడెపుడు, రక్షించుగావుత
కృష్ణరెడ్డినాము కృపదలిర్ప.

9. ఆ:వె: ధాతనీకొసగుత, ధరణి దీర్ఘాయువు
రాముఁడిడెడుగాత, రంజనంబు
విశ్వనాథుని దయవిజ్ఞాన, సంపదల్
గాంచివంశవృద్ధి, గనుమునీవు.

ఇట్లు

సూరివరపు వేంకటశివసోమయాజీ

మైలవరం
11-1-56

"పాకయాజీ"
హెడ్ మాష్టర్, బోర్డుఎలమెంటరీ పాఠశాల.

శ్రీ సద్గురుశ్శరణం

[వీరులపాడు బోర్డుహైస్కూలు తెలుగు పండితులగు
మ-రా-శ్రీ చెఱుకుపల్లి సుబ్రహ్మణ్య శర్మగారు దయచేసిన
ఆశీఃపూర్వకాభిప్రాయము]

ఆశీస్సు

శా. ఓయీ వేంకట కృష్ణరెడ్డి, భవదీయోద్గీతగీతావళి
న్యేయంబు న్రసభావనామృత ఝరీపీయూషసంకాశము
న్హాయింగూర్పగవింటి నీముఖమున న్హర్షంబు నే బొందితి
న్వేయేలా! పరమాత్మగీతియొకటిన్వేగూర్ప దేహర్షమున్

ఉ. ఆధునికంబులైన వివిధాకృతిశైలులయందు బ్రీతితో
నాధునికుల్కరంబు నొకహాయిని శైలులయందపొంది, ని
ర్బాధరసాదిదీప్తినొకరైనను,జూడరుహీనదృష్టులై
సాధనజేసితీవలర శైలులలో రసభావనాదులన్.

మ. అరయంబూవులనమ్మువాడు మదిలోనాశించితన్మాల్యము
న్వెరవొప్పంగను విక్రయించునపుడు న్నిత్యంబుతద్వాసన
ల్పరిపూర్ణంబుగ బొందుభంగి నెపుడు న్భక్తిన్భవద్గీతిక
ల్బరగ న్బాడెడివారు పొందెదరు కైలాసంబు శైలీరుచిన్ ॥

క. అన్నిటికంత్యప్రాసము
సన్నుతముగ గూర్చితీవు చతురత యొప్పన్
పన్నుగ లలిత పదంబుల్
చెన్నగు ధారా స్రవంతి చెల్వులు పొంగ॥

క. అలవడె కవితా రీతులు
వెలయుంగా నీదు కైత వృద్ధిసి బొందుఁ,
ఇల నెవ్వారలకైనను
నలవడునే దొసగు లేక యచ్చుగఁ జెప్పఁ.

మ. అపశబ్దంబులఁ గూడియు న్హరి చరిత్రాలాపము ల్సర్వపా
పపరిత్యాగము సేయుఁగావున హరిన్భావింపుమీ యంచుఁ నే
సుపరిజ్ఞాత ఘనుండు పోతన మహా శుద్ధాత్ముఁడో భక్తులే
విపరీత ప్రతిపత్తి లేక కొలువ న్విష్ణుండు పోషింపడే!

క, దుష్టుడు వెదకును దోషము
శిష్టుడు వెదుకంగ నేర్చు శివ భావములఁ
దృష్టులు భేదంబగును, వి
శిష్టంబగు భక్తియె నెడి, సిరిశులభంబే!

క. వేంకట కృష్ణారెడ్డీ!
శంకరు నతిభక్తిఁ గొల్చి సంశుద్ధుడవై
సంకట వితతిం బాసితి
శంకర కరుణాప్తిఁ గీర్తి సాధించి తహో!

ఇట్లు, మిత్రుడు,

విరులపాడు,
4-1-56.

చెఱుకుపల్లి వేంకట సుబ్రహ్మణ్యశర్మ,
తెలుగు పండిట్.

నా నుడి

కాలము భగవత్స్వరూపము. పౌరాణిక గాథలతోఁగూడిన చలన చిత్ర రూపములగు నాటకముల నొక్కరేనియు మెచ్చరైరి. కల్పిత గాథలతోను, అధర్మ యుద్ధములతోను, నొప్పారు చిత్రములను గాంచు వేడుక హెచ్చరయ్యెనుజనాళికి. అది కలికాల మహిమంబుగాక వేరొండుగాదు, సంగీత రసాస్వాదనంబును తదనుకరణంబే. కాన ఆధునిక సోదర, సోదరీమణులకును, బాల బాలికా తతులకును, భక్తిని ప్రబోధింప నాధునిక గాన కౌశల్యముమీర కొన్ని గేయముల వ్రాయ మనసు వొడమె. కించిజ్జ్ఞడనగు నే నిక్కార్యమునకు బూనుట హాస్యాస్పదంబును, సాహసంబునునగు. నాయిష్ట దైవంబగు సదాశివుని కృపవలనను, పరమ భాగవతోత్తములును, అస్మద్బాల్య గురువులు నగు బ్రహ్మశ్రీ చెలుకుపల్లి కనకయ్య మహాశయుల ప్రేరణవల్లను, నా సహోపాధ్యాయు లిచ్చిన యాత్మస్థైర్యము వలనను, చతుర్వింశతి గేయములనుమాత్రము వ్రాయగల్గితిని. ఇయ్యది తొలి ప్రయత్నము గాన విజ్ఞులందలి దోషములను పరిహరించి గుణములను పరిగ్రహింతురుగాక! యని నా వేడికోలు.

ప్రేరకులును, సహృదయులును నగు సహోపాధ్యాయ షట్కమునకును, ఆశీస్సులను, అనుశీలనము నొసంగిన పెద్దలకును, ననుం గని పెంచి యింతవానిం జేసిన భగవత్స్వరూపులైన మాతా, పితలగు శ్రీ బ్రహ్మరెడ్డి, ఈశ్వరాంబలకును, నా హృదయపూర్వక నమస్కారముల నర్పించుచుంటిని.

ఈ నా చిన్ని రచనను ముద్రింప ప్రేరేపించి అందులకు వలయు ద్రవ్య సహాయమునొసంగి ముద్రణ, వ్యయ, కార్యభారముల వహించిన కీర్తిశేషులగు కుడుముల అప్పిరెడ్డి మహాశయుల కుమారులగు శ్రీరస్తు చిరంజీవులైన భీష్మారెడ్డిగారికి, వారి కుటుంబమునకు భగవానుడు, చిరాయురారోగ్యైశ్వర్యము లొసంగి, బ్రోచుగాక! యని ప్రార్థించుచున్నాడను. ఈ నా చిన్నిపొత్తము మిగుల వ్యాప్తి నొందించుటకును, చిరాయువగునట్లు జేయుటకును, పరమాత్మ స్వరూపుడును, నస్మదిష్ట దైవంబునునైన శ్రీబాలకోటీశ్వర స్వామివారి పైభారము వైచెద.

ఇట్లు,

రచయిత.

విఘ్నేశ్వర ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే.

కీర్తన- **1** (యమునాతీర విహారీ-అను మాదిరి)

1 శంభు కుమారా రావా
లంబోదర నను బ్రోవ
అంబా ప్రియసుత దేవ
గణదేవ, దేవ, దేవ. (శంభు)

2 విఘ్నరాజ ఘనతేజ-ని
ర్విఘ్నము లొసగుము రాజ
నేజేసెద నీపూజ
మహా. రాజ. రాజ. రాజ. (శంభు)

3 పిండివంట లివిగోర
వండితి నీకై రాత
దండిగ దిని పోవేరా-నా-
తండ్రి వేగరారా. (శంభు)

4 పాయస మున్నదిరార
తీయని పండ్లివిగోర
ఆరగించి కడుపార
నన్నాదరించవేర (శంభు)

5 గుజ్జువేల్పు రావయ్యా-నీ-
బొజ్జ నింపుకోవయ్యా
పజ్జ జేరినానయ్యా-నా-
ఒజ్జవనుచు గణపయ్యా (శంభు)

6 మెలకువతో నీసేవ
అణకువ జేసెద దేవ
మూషకవాహన రావా-నా-
భూషలు నీవే కావ (శంభు)

శారదాస్తుతి

శ్లో॥ శరదిందు వికాస మందహాసాం
స్ఫురదిందీవర లోచనాభిరామం
అరవింద సమాన సుందరాశ్యాం
అరవిందాసన సుందరీ ముపాసే.

కీర్తన- **2** రాగం-కన్నడ-తాళం రూపకం

ప:— అంబ జోహారు-శార-దాంబ జోహారు

అ. ప:— కరుణించు మము గన్నతల్లి జోహారు (అంబ)

మి:— నారదాది మహామునులకును మాతవను పేరొంది
జగమున సాటిలేని యశంబుగాంచిన-నేటితల్లి
జోహారు లివిగో... (అంబ)

చ:- నాదస్వరూపి-నా-మీాద దయజూపి
మోదముతోడ న-న్నాదరించుము తల్లి (అంబ)

మి:- చదువులకు నాధారభూతంబైన నీ మృదు పదము
లను; నా హృదయమందున నిల్పి వేడెద, పాడెదను
పాటలను తల్లి... (అంబ)

బాలకోటీశ్వర గేయములు

కీర్తన- **3** (రావోయి చందమామ-అను మాదిరి)

పరమాత్మ భవ వినాశా!
పాలించరా మహేశా!

1 పతితపావనుడ వనుచు-
సతతము నిన్నే గొలుచు
సేవకుని బ్రోవలేవా
యేమయ్యా దేవదేవ (పర)

2 పరమేశ నిన్ను నమ్మి-
పదములన్ బడితి సుమ్మి
నాపాపములను జిమ్మి
కాపాడ వేగరమ్మి (పర)

3 బాలచంద్రధర లేరా
నీలకంధరా రార
చాల వేడితిని గదరా
జాలమేల జేసెదురా (పర)

4 నందివాహనా నిన్ను
నెరనమ్మియున్న నన్ను
కాపాడలేక యున్న
నీబిరుదు లెందుకన్న (పర)

5 వెలవడ పురగిరి వాసా
బాలకోటి లింగేశా
బాలుని "కృష్ణారెడ్డిన్"
జాలమేల పాలించన్ (పర)

4 (రావే పోదాము-మానసహంస-అను మాదిరి)

రారా పరమేశా! నన్బ్రోవ-రా-వేదా సర్వేశా!

1 రారా పరమేశ!-న-న్నారడి సేయకు
చేరి మ్రొక్కితినయ్యా-భారమునీదయ్యా (రారా)

2 గౌరీ మనోహర-కారుణ్యసాగర
కోరి వేడితి దేవ-దారి దెల్పగ రావ (రారా)

3 గంగాధర హర-శృంగార శారీర
వంగి మ్రొక్కితి నిన్ను-భంగపుచ్చకునన్ను (రారా

4 పన్నగ భూషణ-సన్నుత పోషణ
నిన్నె నమ్మితి చాల-మిన్నకుండెదవేల (రారా)

5 ముక్కంటివి నినునమ్మి-మ్రొక్కులిడితిని సుమ్మి
ఎక్కడుంటివో సామి-గ్రిక్కున రావేమి? (రారా)

6 నాపైన కోపమా?-నావాలి దైవమా!
నాపాపముల బాపి-కాపాడుదయజూపి (రారా)

7 శ్రీశైల మల్లేశ-ఓ సర్వలోకేశా!
కాశీపురావాస-"కృష్ణారెడ్డి" పోష

8 ధర వెల్వడ పురవాస-వర బాలకోటీశ
నెరనమ్మితిధాణీశ-సురవందితసర్వేశ (రారా)

కీర్తన- **5** (అబతేరె శివా...అను మాదిరి)

మహాదేవ శివా...
మహాదేవ శివా, మమ్ము బ్రోవ వేగమెరావ
మాపాలిదైవ మీవెగదా-మహితప్రభావ

1 నిన్ను నమ్మియుంటిమయా-నిర్మలహృదయ-ఓ
కన్నతండ్రి కరుణజూపు-పన్నగభూష
ఓహో-సన్నుతపోష
మహాదేవ్...మహాదేవ్...
మాపాలిదైవ మీవెగదా-మహిత ప్రభావ (మహా)

2 ఘోరములౌ పాపములు-నేరక చేసి-నా

భారమంత నీపైనిడి-చేరి మ్రొక్కగా
నిన్నే-కోరి వేడగ
మహాదేవ్...మహాదేవ్,,,
మహాదేవ మమ్ము మన్నించవ-మధురస్వభావ(మహా)
3 వందనమిదె చేకొనుమా-చంద్రశేఖరా!-ఆ-
నందము సమగూర్చగ మా-ముందుకురావ
చిందులు-ద్రొక్కుచు దేవ
దేవా...దేవా...
దేవాదిదేవ, దివ్యరూప-దీనమందార (మహా)
4 వెల్వడ పురమందు వెలసి-విలసిత కీర్తి
యిల వేల్పు వైతివయ్యా మాకు-నీలకంధరా
నాపై-జాలిజూపరా!
మహాదేవ్...మహాదేవ్...
మహాదేవశివా, శంకర, మాంపాహి దేవర (మహా)

కీర్తన-**6** (సుందరాంగ మరువగలేనోయ్-అను మాదిరి)
1 కైలాసవాస మహేశా!...మహాదేవ-న
న్నేలుకొనగ యీజాలమదేల-మహాదేవ...
కన్నతండ్రి నను-కావగరావా మ హ దే వా
నీపాదకమలములను
నేను విడను
నీకు నే దాసుడను (కైలా)
నందివాహనా-సుందర వదనా మహాదేవ-నా....
యందు కరుణ-రా-దెందుకురారా మహాదేవ.....
మందహాస,-నీ-కెందుకు కోపము మ హ దే వ

యేదాతిలేదు నాకు
యివే నీకు
నుతులు నను విడబోకు (కై లా)

3 సోమశేఖరా నా మనసారా....మహాదేవ
నిను గొలుతునయ్యా-నను విడవకుమయ్యా- మహాదేవ
నేరము లెంచకు-దూరము సేయకు మహాదేవా
దరిజేర్చుకొనక నన్ను
విడువ నిన్ను
చెడితి నిను గొలువకనే మున్ను (కై లా)

4 వెల్లాడపుర గిరివాస యీశా...మహాదేవ...శ్రీ
బాలకోటీశ శ్రితజనపోష...మహాదేవ...
బాలుని "కృష్ణారెడ్డి"ని బ్రోవన్ మహాదేవ
చలమేల సుందరాంగ
భవవిభంగ
భక్తజన బంధు శివలింగ (కైలా)

కీర్తన–**7** (శ్రీ భద్రాచల రమణా–అను మాదిరి)

1 సాంబసదాశివ రారా
శంభోశంకర రావేరా
లంబోదరపిత–జంభారి వినుత
అంబ మనోహర, కంబు కంధరా (సాంబ)

2 భక్తవరద, మహాదేవా, ఆ, సక్తితో
గొలిచెద రావా
శక్తిప్రియ బహురిక్తుడ నన్నను
రక్తితో బ్రోవర-ముక్తి నివ్వరా (సాంబ)

3 దండము నీకిదె సామీ, నీ, యండకు
నను చేకొనుమీ
అండపిండ, బ్ర, హ్మాండములందున
నిండియున్న, అ, ఖండ తేజుడా (సాంబ)
4 రాగరహితహర రావా, అను రాగముతో
ననుబ్రోవ
నిగమాగ మహిత, అగణిత జననుత
సాగిల బడితిర- వేగమె బ్రోవర (సాంబ)
5 తప్పదు నీకికరారా, నా, యప్ప నన్ను చేకోరా
తప్పులెంచి నను, తిప్పలు బెట్టకు
ఒప్పుగ నీపద, మెప్పుడు గొలిచెద (సాంబ)

ర్తన **8** (బృందావన మది అందరిది, అను మాదిరి]

1 పరమేశుండా, పరమాత్మున్
నెరనమ్మిన, నరకము చేరరికన్
పరమపావనుని, పదములు గొలిచిన
దురితము లన్నియు, దూరమగున్ (పర)
2 హైమవతీశుని, నామము దలచిన
తామస గుణములు, తరలునుగా
పామరులాతని, పదములు గొలువక
తామిస్రమునం బడుదురుగా (పర)
3 గిరిజా రమణుని, మరిమరి దలచిన
దారిద్ర్యము దరి, జేరదుగా!
కోరికతో మన, సారగ వేడిన
భారము లన్నియు, తీరునుగా (పర)

4 ఫాలనేత్ర నీ, లీలలు గనుగొన
జాలను, జాలము. సేయకుమా
పాలశుడను. నీ, పాలబడితి నను
పాలించగ, చల. మేలనయా (పర)

కీర్తన 9 (దేశమును ప్రేమించుమన్నా! అను మాదిరి)

ప. దేవునిన్ భజియించుమన్నా!
అ. ప. దేవులాటలు మానుమన్నా!

చ. 1 దేవునిన్ భజియించకను యే
జీవుడిల తరియించడన్నా!
దేవుడే మనపాలి ప్రభుడని
భావమందున నమ్మమన్నా! (దేవు)

2 కాయ మస్థిరమైనదన్నా!
మాయలో పడబోకుమన్నా!
ధ్యేయమును విడనాడి. నీవ
న్యాయముగ చెడిబోకుమన్నా! (దేవు)

3 భోగముల కాసించకన్నా!
త్యాగశీలము గాంచుమన్నా!
రాగరహితుని గొల్చుచును, కడు
యోగ్యుడను పేరొందుమన్నా! (దేవు)

4 దుష్టులను దరిజేరకన్నా!
భ్రష్టుడవు గాబోకుమన్నా!
నిష్ఠతో పరమాత్మ దలచిన
కష్టములు కడ తేరునన్నా! (దేవు)

5 తామసాదుల వదలుమన్నా!
పామరుడవై చెడకుమన్నా!
శ్యామలాప్రియు, సేవజేసిన
క్షేమములు సమకూరునన్నా! (దేవ)

6 వింతవింతల రూపుడన్నా!
అంతటా తానిండెనన్నా!
స్వాంతమందున నమ్మువారల
చింతలను కడద్రోయునన్నా! (దేవ)

7 సరసగుణ సంపన్నుడన్నా!
పరమపావన చరితుడన్నా!
నిరతమాతని గొలుచువారల
దురితముల పరిమార్చునన్నా (దేవ)

8 యిలను వెల్వాడ పురమునందున
వెలసి విలసిత కీర్తినందిన
బాలకోటీశ్వరుని దలచిన
కాలుడిక నిను చేరడన్నా! (దేవ)

కీర్తన **10** (వందనమవమ్మా-జగదీశ్వరి-అను మాదిరి)

1 మనవి గైనవా-మామవ దేవ-
మనవి గైకొనవ
మనవి గైకొని నన్ను-మన్నించుమో దేవ
వినయముతో నే ని-న్ననయము దలచెద (మన)

2 కరుణించవేరా-పరమేశ్వర-
శరణమ్మినార

నిరతము నిన్నర-మరలేక దలచెద
కరుణారస సంభరిత-పరమపావన చరిత (మన)

3 కోరితనయ్యా-నీపదములె-
జేరితినయ్యా
యెరుగక చేసిన-నేరములెంచక
నిరయములను బాపి-దరిజేర్చు దయజూపి (మన)

4 తల్లివినీవె-ముల్లోకముల-
కెల్ల తండ్రీవె
ఎల్లవేళల నిను నా-యుల్లమందున నిలిపి
చెల్లింతు నీసేవ-మల్లికార్జున దేవ (మన)

5 దిక్కు నీవేరా-ముక్కంటి నీవు-
గ్రక్కున రారా
నిక్కముగ నీపైనే-దృక్కును నిలిపెద
మక్కువతో నను నీ-ప్రక్క జేర్చుకోర (మన)

6 బాలకోటీశ-భవభయనాశ-
భక్తజనపోష
వెల్లాడ పురమున-వేల్పుగ వెలసితివి
ఏల యనుమానము విడ-జాల నీపదము ల (మన)

కీర్తన 11

(నోరు మంచిదైతే నరుడా ఊరుమంచిదేరా అను మాదిరి)

1 శరణుశరణు దేవా-నిరతము
జేతు నీదుసేవ
పరమపురుష నీ-చరణము నమ్మితి
దారిజూపి దరిజేర్చర శంకర (శర)

2 బాలచంద్ర భూష-సద్గుణ
జాల సుజనపోష
అందమైన నీ-సుందర రూపము
యింపుజూపి భవ_బంధము ద్రెంచుము (శర)

3 దిక్కు నీవెసామి-గ్రక్కున
నన్ను బ్రోవవేమి
దృక్కు నిలిపి నీ_ధ్యానముజేసెద
పక్కజేర్చి నా-చిక్కుదీర్చర (శర)

4 వెల్వాడ పురమందు_వేల్పుగ
వెలసితి విలయందు
జాలమేల నను-పాలన సేయగ
బాలకోటీశ-భవభయ వినాశ (శర)

కీర్తన **12** (పెడదారి పడకెవో మనసా-అను మాదిరి)

ని. కరుణించుమో దేవదేవా...

అ. ప, నిరతమ్ము జేతు నీదుసేవ...

చ. 1 నిరుపమానంద సంభరితా!...
పరమపావన పూతచరితా!...
ఎరుగనైతిని నిన్ను సుహిత...
శరణమిడె స్వర్గాధినేత... (కరు)

2 దిక్కునీవే యనుచు నమ్మి...
మ్రొక్కుచుంటిని నీకు సుమ్మి...
ఎక్కడుంటివో వేగరమ్మి...
మక్కువతో నన్నేలుకొమ్మి.,, (కరు)

3 నీ పదమెనమ్మి నేనుంటి!..
పాపి నను మన్నించుమంటి...
నీపయినె గురిబెట్టుకొంటి,
ఆపదల దీర్చు ముక్కంటి... (కరు)
4 వెల్వాడం పురవాస యీశా!..
బాలకోటీశ, భవనాశ...
కాలకంఠా కలుషనాశ...
పాలించవేర పరమేశ... (కరు)

ర్తన 13 (అందమె ఆనందం-అను మాదిరి)
సుందరరూప శివా-నా
వందనమిదె గైకొనరావ... (సుంద)
1 మునిజన వందిత రార
కొనియాడెద నా మనసార
వినరా! మనవిని ముదమలర
దీనుడరా, దరిజేర్చర శంకర (సుంద)
2 సురవందిత దురిత వినాశ...ఓ
నెరనమ్మితిరా ధరణీశ
దరిజేర్చుకో......
దరిజేర్చుకో. పరమేశ, మహేశ
కోరితి నీపదముల కోటీశ (సుంద)

ర్తన 14 (ఇంతేనన్నా; నిజమింతేనన్నా అను మాదిరి)
రావేమయ్యా-నాతండ్రి శివయ్యా!
1 రావయ్యా నా మొర వినవయ్యా
నీవే గతియని నమ్మితినయ్యా

దేవ దేవ నీసేవకుడను నను
బ్రోవకుండుటిది న్యాయమటయ్యా (రావే)

2 మృకండు సుతునిన్ బ్రోచిన మతితో
లోకాధిప నామొర విని దయతో
సాకవె నను సజ్జన సంస్తోత్ర
పాకారి వినుత భవ్యచరిత్ర (రావే)

3 దీనుడరా, దరిజేర్చ వదేల?
దీనావన నిను నమ్మితి చాల
నిను విడనాడను నీ దాసుడను
నను విడనాడుట నీకిది మేలా? (రావే)

4 కాలకంఠ, సుకుమార శరీర
జాలమేల నను పాలించుముర
వెల్వాడ పురవాసా రావేరా!
బాలకోటి భవభయహార బ్రోవర (రావే)

కీర్తన **15** (బాలాత్రిపుర సుందరమ్మా! అను మాదిరి)

1 పరమేశ, దురిత వినాశ.
నిన్ను-నెరనమ్మియుంటి సర్వేశ. మహేశ
పరమపురుష నిన్ను-పలుమారు వేడిన
కరుణించ రాకున్న-కారణ మేమి? (పర)

2 రాజరాజేశ్వర రార-
తేజో-రూప, హరా! త్రిపుర సంహార ధీర
భుజగభూషణ నిన్ను-భజియింతు నేవేళ
విజయము సేయుమ-నిజ దేవ దేవ (పర)

3 యింతపంత మదేల? దేవా! సాపై
సుంత దయజూపగ దేవాదిదేవ
శాంతస్వరూప వే-దాంత వేద్య ప్రదీప
ఎంత వేడిన చింతదీర్చవదేర (పర)
4 నీలకంధర రావదేలా?-నన్ను
పాలన సేయవు నీకిది మేలా?
వెల్వడ పురమున-వేల్పుగ వెలసిన
బాలకోటీశ్వర-జాల మేలనురా (పర)

కీర్తన **16** (తరుణులార రారమ్మా-యరమలకృష్ణ-గురు
సేవ జేతామమ్మా-అను మాదిరి)
1 కరుణించ రావేమిరా-పరమేశ్వర
నెరనమ్మి యున్నానుర
పరీతినైన ని-న్నారాధించెదనయ్యా
వేరుసేయక నన్ను-చేరదీయ గదయ్యా (కరు)
2 గట్టిగ నీపాదము-పట్టిన నన్ను
పెట్టుటెందుకు ఖేదము
దట్టముగ నాచుట్టు-పట్టియున్నట్టి-యీ
♦ కట్టు, తెగద్రెంచినీ-పట్టి, నను బ్రోవర (కరు)
3 ఎందుకు యీకోపము-పరమాత్మ-నా
యందు దయను జూపుము
వందనమిదిగో యా-నంద స్వరూప-నా
ముందుకు రార నీ-పొందుగోరితి ధీర (కరు)

♦ కామ, క్రోధ, మద, మాత్సర్యములను బంధము.

4 వెల్వాడ పురి మందున—నెలకొని యున్న
మేలైన గిరియందున
బాలకోటి లింగ-యను నామమున, గంగ
నేలిన శివలింగ. నా—పాలి భయభంగ (కరు)

5 ఇష్ట దైవము నీ వేరా—నీ దాసుడౌ-
"కృష్ణా రెడ్డి"ని బ్రోవర
సృష్టికారణ నిన్ను-నిష్ఠతో దలచెద
కష్టములను కడ—తేర్చర, శంకర (కరు)

కీర్తన **17** (రాజా, రారా అను మాదిరి)

1 ఈశా! రారా-పర—మేశా! రార
ఈశ, మహేశ, సర్వేశ—జగదీశ (ఈశా)
నాహృదీ....నీపయిన్...,నిలిపెదరా నే
వాసవాది సురార్చితా నీదాసుడను
దయజూపవేరా.... (ఈశా)

2 నేరము లెంచక—దారి జూపుమురా (ఈశా)
భారమా....నీకిదీ....గిరిజా మనోహర
కరుణతో నా దురితముల పరిమార్చి
నీదరి జేర్చుకోర.... (ఈశా)

3 నాగ చర్మాంబర—వేగమె రార (ఈశా)
కోపమా...నాపయిన్...తాపసనుతా! భవ
నిగమ సన్నుత, రాగరహిత, పరాకు సేయుట
పాడియటర (ఈశా)

4 చీకటులు నను ముట్టి—చీకు పరచెనుర (ఈశా)
నీకి వే...జోతలు...నిను విడరానే

ప్రాకటంబగు నీకరంబున సాకవే నను
లోకనాధా.... (ఈశా)

5 వెల్వాడ పురవాస—బాలకోటీశ (ఈశా)
దృష్టినీ...నీపయిఁ...నిలిపెదరా నే,..
సృష్టికారణ, నీదు భృత్యుడు, "కృష్ణరెడ్డి"
యభీష్ట శిద్ధికి... (ఈశా)

కీర్తన 18 (చెలియ లేదు, చెలిమి లేదు—అను మాదిరి)

1 దేవ దేవ—సుస్వభావ
కావ రావేరా?...,
భావమున నిను నమ్మియున్న—నన్ను బ్రోవుమురా
ఓ—రన్నా రావేరా? (దేవ)

2 మృదువైన నీపద సేవకన్నా, మోదమే లేదు
సతము నీభజనంబుకన్నా, సౌఖ్యమే లేదు
ఇందుధర నీపొందుగోరి—వేడుచుంటినిరా
నా—గోడు వినవేరా? (దేవ)

3 శరణు నీకిదె—కరుణ జూపర—పన్నగాభరణ
దారుణంబగునట్టి, బహుభవ, రోగసంహరణ
నేరముల మదినెంచకను నను—చేరదీయుముర
నిను—చేరి మ్రొక్కెదర (దేవ)

4 వెల్వాడంబను పురమునందు—వెలసి గిరియందు
వేల్పులకు వేల్పవై—వెలుగును జూపి ధరయందు
బాలకోటీశ్వరా, యీ—చలమేల జేసెదురా
చాలగ—వేడితిని గదరా? (దేవ)

రగ **19** (నమోస్తుతే రఘునాయకా-అను మాదిరి)

నమశ్శివా నను-బ్రోవరా!

6 నమశ్శివా నీ-కోమల పదములు
నీమముతోడుత-వేమరు గొలచెద (నమ)

2 వందన మిదెయా-నంద స్వరూప
బంధములను తెగ-ద్రెంచర, శంకర (నమ)

3 కరుణాభర నను కరుణించుముర
నిరతము నిను మది-స్మరణము జేసెద (నమ)

4 ఒప్పుగ నీపద-మెప్పుడు దలచెద
తప్పులెంచకు నా-ఒప్పులకుప్పా! (నమ)

5 పార్వతి రమణా-పావన చరణా
పాప విమోచన-పన్నగ భూషణ (నమ)

6 ఫాలనేత్ర శ్రీ-శైల నివాస
జాలమ దేల న-న్నేలర యీశ [నమ)

7 వెల్వాడ పురమున- నెలకొని యున్న
బాలకోటి లింగా-భయభంగ (నమ)

8 సృష్టికారణ, హర-రొష్టుపడెడు వర
"కృష్ణారెడ్డి"ని-కృప నేలుముర (నమ)



రామచంద్ర భజనగేయములు

కీర్తన **20** (రావోయి చందమామ-అనుమాదిరి)

రావయ్యా-రాఘవేంద్రా!
నన్ను బ్రోవ రామచంద్రా!

1 నేజేతు నీదు స్మరణ
నను-బ్రోతువంచు కరుణ
నాపాలి దైవమీవె
కాపాడ వేగరావె (రావ)

2 గజపతి మొరాలకించి
గరుడవాహన ముడించి
కాపాడినావు కావా?
కరుణాదుయుండ దేవా? (రావ)

3 పాంచాలి భక్తితోడ
పరమాత్మ నిన్ను వేడ
రక్షించినట్టి దేవ
ఈవేమి? నన్ను బ్రోవ (రావ)

4 భద్రాద్రి నిలయ నిన్ను
భజియించుచున్న నన్ను
దరిజేర్చుకో గదయ్యా
నెరనమ్మి యుంటినయ్యా (రావ)

కీర్తన 21 (పండు దేవదారి పండు-అను మాదిరి)

ప. పన్నగేంద్రశయన రావ

అ. ప. నిన్ను నమ్మియున్న, నన్ను-గన్ననబ్రోవ (పన్న)

చ. 1 ఎన్నిజన్మలకైనా-నిన్నే ధ్యానించెద
కన్నతండ్రి కరుణ-నన్నేలరా
ఎన్నెన్నో పాపముల-నెరుగక నేజేసి
మన్నించుమని నీదు-మరుగు జొచ్చితిరా (పన్న)

2 శ్యామసుందర నీదు-నామము దలచెద
కామక్రోధము లన్ని-ఖండించరా
నీమహిమలు గన-నేనెంతవాడను
పామరుడను నన్ను-పాలించవేరా? (పన్న)

3 సీతా మనోహర-పీతాంబర ధర
నాతో మాట్లాడర-నగధీరా!
దాత వటంచును-చేతులు సాచితి
నాతాపముల బాపి-నన్నేలుకోరా! (పన్న)

4 నీలమేఘశ్యామ-నిరుపమ గుణధామ
చాలవేడిన జాలిరా-దేలరా
వెల్వాడ పురమున-వెలసిన శ్రీరామ
పాలించరా నన్ను-పావన నామా! (పన్న)

కీర్తన 22 (సుందరాంగ-మరువగ లేనోయ్ అనుమాదిరి)

1 రాఘవేంద్ర-సద్గుణ సాంద్రా-శ్రీరామా
అఘనాశ, రమేశా!-అయోధ్యవాస-శ్రీరామా

ఖగవాహన-కమలజా మోహన-శ్రీ...రా...మా
నిను నమ్మియుంటినయ్యా
బ్రోవవయ్యా
నేను నీదాసుడ-రామయ్యా (రాఘు)

2 దుష్ట శిక్షణా!-శిష్ట రక్షణా!-శ్రీరామా-నా
యిష్ట దైవమా-యిటు రారమ్మా!-శ్రీరామా
దుష్టుల జేరితి-భ్రష్టుడనైతి-శ్రీ...రా...మా
నా కష్టములను దీర్చి
శ్రమలకోర్చి
నన్ను దయనేలుము దరిజేర్చి (రాఘు]

3 కోప మేలనయ-కోమల హృదయా!-శ్రీరామా నీ
ప్రాపు గోరితిర-తాపము దీర్చర,..,శ్రీరామా
తాపస జననుత-పాప పరిష్కృత-శ్రీ...రా...మా
నీవే యిక నాదిక్కు
అనుచు మ్రొక్కు
నాకు దయసేయుము నీవాక్కు (రాఘు)

4 నీలమేఘ శారీర సుధీర-శ్రీరామా-కడు
జేల నన్ను కరుణించ వదేల-శ్రీరామా
వెల్వడ పురమున-వెలసిన రామా-గు...ణ...ధా....మ
నే వేడుచుంటి చాల
వినవదేల
నన్ను కాపాడగ రావేల (రాఘు)

కీర్తన **23** (యేమయ్య నా మనవి-అను మాదిరి)

రామయ్యా! నామనవి-యేమాయెనయ్యా—రామయ్యా

4 వేమారు నీనామ-మేపుగ జేసెద
కామక్రోధాదుల-ఖండించవయ్యా-రామయ్యా (రా)

2 తల్లివి నీవే. నా—తండ్రివి నీవే, నా
దైవము నీవేరా-దరిజేర్చవేరా—రామయ్యా (రా)

3 ఎన్నివిధముల నిన్ను—సన్నుతించినగాని
నన్ను కరుణించ వే-మన్నా! రామన్నా!-రామయ్యా (రా)

4 కోపమేలర నాపై-తాపస మందార
పాపిపుగోరిన నన్ను-కాపాడవేర-రామయ్యా (రా)

5 ఏదారి లేదునీ-పాదము విడనయ్యా
నీదాపునకు నన్ను-చేదుకోవయ్యా-రామయ్యా (రా)

6 వెల్లోడ పురమున-నెలకొన్న, నాయన్న
బాలుడనన్న, నా_గోల వినుమన్నా! రామన్నా (రా)

కీర్తన **24** (రాధాపతే మంగళం-అను మాదిరి)

ప. నమశ్శివా-మంగళం-ఓం
నమశ్శివా మంగళం

అ. ప. మంగళప్రియ, భయభంగ, శుభాంగ (ఓం)

చ! 1 గిరిజా మనోహర-పరమేశ్వరా!
నెర నమ్మియున్న నన్నుబ్రోవరారా!
రార, శైకోర, నీరాంజన మిదెర (ఓం)

2 జాలమదేల?-కైలాసవాస
పాలశుడ న-న్నేలు పార్వతీశ!
ఈశా! మహేశా! భవనాశా! సర్వేశా! (ఓం)

3 భవ్యప్రియా-భానుతేజా! హరా
అవ్యక్తు నన్నాదరించవేర
రార, యిదిగోర, హారతి గైకోర (ఓం)

4 ముక్కంటి నిను నమ్మియుంటి సుమీ
దిక్కు నీవెసామి-దరిజేర్చుమీ
స్వామి, దయగనుమీ, హారతి గైకొనుమి (ఓం)

5 వెల్వడ పురమున-వెలసియున్న
బాలకోటీశ న-న్నేలుమన్నా!
అన్నా! అన్నిటికన్న, మిన్న, శివన్న (ఓం)

మంగళం - మహత్

శ్రీ శ్రీ శ్రీ

క. వె. బ్రహ్మారెడ్డి, ఈశ్వ-రాంబల సుతుడను
చెఱుకుపల్లి కనక-యార్య శిష్య
వరుడ, నావిరచిత- "బాలకోటీశ్వర
భజనగేయ" మాల.-పరిసమాప్తి.

కృష్ణారెడ్డి

—: ఫలము :—

ఎవరే- భక్తితోడ నెపుడు-“భజన గేయముల”ను
శక్తికొలది పఠన-సల్పువారు
ఇహ, పరంబులందు-ఇందుధరుని పొందు
పొందగలరు! లేదు-సందియంబు.

రచయిత

కామక్రోధములను-కడకు ద్రోసి
కరుణజూపి నన్ను-కాపాడరావయ్య
బాల కోటిలింగ-భవ విభంగ.

ఆ. వె. ఇందుధరుడ నీదు-పొందుగోరిన నన్ను
ఎందుకిట్లు వెతల-గుందజేతు
సుందరాంగ నీదు-సుతుడగానా? నేను
బాల కోటిలింగ-భవ విభంగ.

ఆ. వె. కోపమేల నీకు-తాపసజన నుత
దోషినంచు మదిని-దలచినావ?
"దాసు తప్పులెపుడు-దండముతో సరి"గాదె
బాల కోటిలింగ-భవ విభంగ.

ఆ. వె. భక్తజనుల బ్రోచు-బిరుదు నీకున్నదే!
భక్తి నిన్ను గొల్చు-బాల కవిని
బ్రోవలేక యున్న-బిరుద మెందులకన్న?
బాల కోటిలింగ-భవ విభంగ.

ఆ. వె. వెనుక జేసినట్టి-వేలకొలది పాప
జాలమెల్ల నన్ను-చుట్టుముట్టి
పీడకుండ వాని - కడ ద్రోయవేమయ్య
బాల కోటిలింగ-భవ విభంగ.

ఆ. వె. ఎంత వేడుకున్న-నుంతైన దయరాదు
పంత మేటికయ్య-పార్వతీశ!
వింత గొల్పుచుండె-నీ మనస్తత్వంబు
బాల కోటిలింగ-భవ విభంగ.